# ఒక్కో పొద్దు

—చాగంటి శంకర్



వేడ వేడి ఇంజన్నీళ్ళు పట్టుకొచ్చిన అప్పిగాడు వాళ్ళనాన్న, అయ్య ఇంకా ఏడవడం చూసేడు. వాళ్ళమ్మ చెయ్యేస్తే కుండని సిమెంటు చప్టా మీద దింపేడు. నల్ల కాశీతాడు చివరమున్న ఆంజనేయ స్వామి బిళ్ళ వాడి గుండె మీదుంచి వేలాడుతోంది. వాడ కాకీ నిక్కరు వాడి ఒంటిలాగే నల్లగా ఉంది. "పొద్దు కూకల్లా నుడిసే పచ్చుకట్లేడుస్తున్నారు, అప్పాడులే తిరిగి" అన్నాడు వాడు వాళ్ళతో. "ఆడింక నీకు తెలదు. తాగయ్యా అని పెతిపొద్దా కుంపు రూపాలిచ్చేడు. విహాయున్నకి పదో పరకో ఇచ్చాకే ఉండోడు" అన్నాడు వాళ్ళయ్య. "గుడి సేసిద్దాము, బిరిడ్జి కింద కరకు నుసకేటి" అనోడు నుడిసే రగాయుమై వాడు. ఎదవ నంజాకొడుకులు జైల్లో ఏసేసినారు—" అంది వాళ్ళమ్మ. జైల్లో వేసేసింది వాళ్ళన్నని. జైల్లో వేసేసి రెండేళ్ళయింది. రెండేళ్ళక్రితం అదే పొద్దున వాడు దొరికిపోయేడు.

ఆవేళంతా వాళ్ళనాన్న, అయ్యా వాణ్ని గుర్తుకు తెచ్చుకుని ఏడుస్తున్నారు. వాడి చెయ్యి వాటంతో వాళ్ళు చల్లగా ఉండేవారు. ఇప్పటికీ బస్టాండులో వాడి ఫోటో వేలాడుతూ ఉన్నాది. బొక్కలో వాణ్ని తోసేసినా, బస్టాండు బోర్డులోంచి వాడి ఫోటోని తీసిలేదు! వాళ్ళింటిలో ఫోటో దిగింది వాడొక్కడే! డజను జేబుదొంగల ఫోటోల మధ్యస్తంగా ఉన్న వాడి ఫోటోని వాళ్ళయ్య బస్టాండుకెళ్ళి చూసుకుంటూ ఉంటాడు!

అప్పిగాడయ్య స్టేషన్లో బూటుపోలిష్ చేసేవాడు. ఇప్పుడు వాడి కీళ్ళు పడిపోయాయి. చేతివేళ్ళు అల్లల్లాడ్డం మానేసేయి. పెద్దవాడూ లేడు! ఏది చూసినా అప్పిగాడు చూడాలి—లేకపోతే— అప్పిగాడమ్మ చూడాలి! చెక్క బాడొచ్చేసి

ఎలాంటి
అజీర్ణమైనా
మంత్రించినట్లే
నయమవుతుంది



హ్యులెట్స్ మిక్చర్

మీకు బేబీ/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన పొదరీమణులు అనేకులు మా సలహో లచె సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రములు కలవు. స్త్రీ పురుష సంధ్యాదోషనివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలికకుటీరం
రైల్వేస్టేషన్‌వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2

ఉచితం! ఉచితం!!

తెల్ల మచ్చలు

మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పని చేస్తుందో చూడండి. రోగి వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.

LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O. Katri Sarai (GAYA)

సగాని కిటికీపోయున్న బూట్లపాలిష్ పెట్టె పైన బుల్లి వెంకటేశ్వరుని ఫొటోని పెట్టి అప్పిగా డబ్బు చూసుకుంటూ ఉంటాడు. కళ్ళంట నీళ్ళు కారుస్తూ ప్రతిరోజా దాన్ని మొక్కుతూ ఉంటాడు.

"నారి మావా కాడకెళ్ళి మోంసమట్టుకురా. మామని తన్మని చెప్పు" అని వాళ్ళమ్మ లంగాని గుండె వరకు కట్టుకొని, పట్టాల కాడ దూరాన కుడుచుకుని స్నానానికి కూచుంది. అప్పిగాడికి వాళ్ళమ్మ ఒళ్ళు సగానికిపైగా కని పిస్తూంది. రోజా సాయంకాలం ఇంజన్నీళ్ళు వాడు పట్టుకొస్తే, చీర పూ, సిగ్గు లేకుండా వాళ్ళమ్మ అలాగే స్నానం చేస్తుంది! వాళ్ళమ్మ వెన్న ముద్దలా తెల్లగా ఉంటుంది. వాళ్ళమ్మ పళ్ళ చూడడమంటే వాడికి అసహ్యం! నారిమావు దగ్గర కెళ్ళడమంటే మరీ అసహ్యం!! నారి మావు మాంసాన్ని వెపులు ముంగ విరాకొట్టి అమ్ముతాడు. రక్తం కార్చి ఎముకల మంసాన్ని ప్రపంచాన్ని చూస్తాడు! వాడంటే వాళ్ళమ్మకీ, అయ్యకీ ప్రాణం! వాడు వాళ్ళకీ, స్టేషను పోర్టర్లకీ మారాజా! ! వాళ్ళయ్యకి చుక్కకి పారేస్తుంటాడు. వారానికోసారైనా మాంసం ముక్కలు వాళ్ళకిస్తాడు. పోర్టర్లకైతే మాంసం అరువిస్తాడు!

ఒంటెంజను కూత కూసుకుంటూ వచ్చి రాక్షసి బొగ్గు పొగనీ, బొగ్గు ముక్కల్నీ, అగ్గి రేణువుల్నీ వాళ్ళ మీద కక్కేసి బ్రిడ్జి దాటిపోయింది. బ్రిడ్జి పైనుంచి పాదచారులూ బళ్ళెళ్ళి పోతూంటాయి. సైకిళ్ళు, రిక్షాలు, కారులు, బస్సులు పోతూనే ఉంటాయి. బ్రిడ్జి కింద సిమెంటు పట్టాలకు కొని గోనెగుడ్డలు, తడికలు కట్టి వీళ్ళు నివాసం చేసుకున్నారు. అప్పిగాడిని వాళ్ళమ్మ అక్కడే కన్నాది! అప్పిగా డప్పుడైతే స్టేషను ప్లాట్‌ఫారమ్మీదనే కన్నాది. ఆవేళ పెద్ద వర్షం వచ్చిందట! మకాన్ని వాళ్ళయ్య అక్కడికి మార్చేశాడట! వెళ్ళే ట్రైన్లు, వచ్చే ట్రైన్లు బ్రిడ్జి గోడలి భాగాన్ని నల్లగా, చండాలంగా చేసేసేయి. పైకి బ్రిడ్జి అందంగా కనిపించినా, కింది భాగం మాత్రం మసిలో నల్లగా, అసహ్యంగా నీళ్ళు జలుకుతూ ఉంటుంది. అప్పిగాడమ్మని మాత్రం రాక్షసిపొగ నల్లగా చెయ్యలేదు. తెల్లగా "స్నాను లేడీలా" ఉంటుంది! ఇద్దరు పిల్లల్ని కన్నా, దాని యౌవనం మాత్రం నడల్లేదు, చెక్కు చెదర్లేదు!!

"ఎప్ప్రెస్సుంది నొచ్చేసింది. మా ప్రయాణానా పళ్ళు ఫారం మీద కొచ్చేస్తాది. బాబాగాడు కూత లేస్తాడు. నే వెళ్ళాల. నారి మామకాడికి నే వెళ్ళను" అని అప్పిగాడు నిక్కరు బొందిని ముడేసి కట్టి స్టేషను వైపుకి పరిగెత్తేడు.

"నారి మామంటే ఈడి కిట్టదు. బతుకు తెరువు నూసించి నేడి మీద కసరపం నే డీడికి. నువే పోయి మాంస మట్టుకురా. ఆడి కాడ నుక్కోసుకురా, పొద్దంతా దిగాలుగా నున్నావు" అని వాళ్ళయ్యతో అంది వాళ్ళమ్మ, పాత చీరతో ఒళ్ళు తుడుచుకుంటూ.

సన్నగా చీకటి పడుతూంది. అప్పిగాడు పట్టాల మీదంచి పరిగెడుతున్నాడు. "బొగ్గును పొదువు చేయుడు" అన్న బోర్డుదగ్గర నలుగురు పిల్లలతో చేరి అప్పట్లోకి బొగ్గు ముక్క లేరుతూంది గౌరి దాన్ని చూసీనాడ్డంతో "నన్ను మనువాడితేవాడదూ" అన్నా డప్పిగాడు. "బాబాతో సెప్తానంటా" అనాలింది గౌరి. "ఆడితో సెప్పకు—నీకు పుస్తె ఎలుగుతాది. మావతో నానే సెపతా. మనం మనువాడేద్దాం" అని పరిగెత్తేడు వాడు. పిల్ల లంతా పక్కికలిస్తూ నవ్వారు. గౌరి నవ్వింది. గౌరి వెంకటేశు బొట్టి. వెంకటేశు స్టేషన్లో రైలు బళ్ళనీ, పట్టాల్నీ శుభ్రం చేస్తాడు. వాడికీ, వాడితో పని చేస్తూన్న వాళ్ళకీ చేతి నిండా పని. పేసింజర్లు స్టేషను లోనే "కరాబు" చేస్తారు.

అప్పిగాడు స్టేషన్లో కొచ్చేసరికి గెడ్డాం బాబా కనిపించాడు. వీడిని చూడ్డం తోటే "ఎంజా—" అంటూ లేటయిపోయినందుకు తిట్టాడు. "ఇంజన్నీళ్ళట్టు కెళ్ళిప్పి వరి కి యేళయింది. నా నేటలే నేదు" అన్నాడు అప్పిగాడు. "ఎళ్ళెళ్ళు. మనోళ్ళు తలుపు తేసేసినారు" అని కేక లేసేడు బాబా. గెడ్డాం బాబా గేంగుకి పెద్ద. వాడి గెడ్డాన్ని బట్టి వాళ్ళంతా వాణ్ణి "బాబా" అని పిలుస్తున్నారు. గేంగు గాళ్ళంతా స్టేషను పోర్టర్ల కుర్రాళ్ళే. అప్పిగాడు మాత్రం కాదు. అప్పిగాణ్ణి గేంగులోకి నారి మావు చేర్పించాడు. నారి మావంటే పోర్టర్లకి గురి. నారి మావతో వైరం తెచ్చుకోలేక అప్పిగాడిని గేంగులోకి వాళ్ళు రానిచ్చారు.

"నానేనేయ్, తలుపు తియ్యండి" అని వాడు అరిచరిచి పిలిచాక పోలిగాడు బోగీ తలుపు తీశాడు. వాడు తలుపు తీసీ తియ్యగానే బీడీ పొగ బయటికి గుప్పుమంది. "ఎటేంటి నేటు?" అని వాడూ అప్పిగాడిని తిట్టేడు. వాడికి సంజాయిషీ చెప్తూ తలుపు వేసేడు అప్పిగాడు. అన్ని కిటికీ తలుపులు, గేటు తలుపులు, బోల్టులు వేసుకుని వాళ్ళు లోప లున్నారు. గాషరంచా గుడ్డలు, చీర ముక్కలు సీటు లన్నిటి నిండా పరిచేసేరు. వాళ్ళ ఘుత్తం ఆరుగురు. బీడీలు ముట్టించి చీకట్లో కూర్చున్నా రంతా.

"గౌరి నక్కగా ఎదిగి పోనాది" అన్నా డప్పిగాడు.

"పిటపిట లాడి పోతన్నాది" అన్నాడు కిట్టిగాడు.

"మీాకు తెలదు కావోసు నింకా—బాబాగాడు దాన్ని డింపేసినాడు. పేసంజరు బోగీనో బాబీ నేసినాడు. ఆడి కింక సేతి నిండా బేరమే" అన్నాడు పోలిగాడు, బీడీ పొగ గట్టిగా లాగుతూ.

"నత్తెం?" అంటూ ఆశ్చర్యపోయే రారంతా.

"సత్తె పెమాణికంగా—తల్లి తోడు— డింపేసి నాడు" అన్నాడు వాడు.

"సీటు బేరాలతో పాటు ఆడి కిదుగాను. మనల్నాటి జోలికి రానీడు. అడిగినా మంచె నరమం వొలి చీస్తాడు" అన్నాడు కిట్టిగాడు.

"ఆడు మన కంటె తెలైనోడూ, పెద్దోడూ. మడిసిని సూసి సూడ్డంతో ఆడి సరుకుని కనిపెట్టే స్తాడు. పేసంజర్లని సూసి, కని పెట్టేసి అవుటరు సిగనలు కాడున్న పేసంజరు పెట్టెల్లోకి తోసుకు పోతాడు" అన్నాడు పోలిగాడు.

"పేసంజరు పెట్టెలు బాగాకుదిరినాయి. ఎయ్యో కొన్ని పెట్టెలు అవుటరు సిగనలు కాడ కేషనో ల్లుంచుతానే అంటారు" అన్నాడు కిట్టిగాడు.

